ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 31 మే , 2026 | పేజీలు : 06


## తల్లిదండ్రులు, గురువులే ప్రత్యక్ష దైవాలు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** తల్లి, తండ్రి, గురువు, అతిథి ప్రత్యక్ష దైవాలని యోగ రత్న ఆచార్య రమేష్ గురూజీ తెలిపారు. వారిని పూజించాలని, వారి ఆశీస్సులు పొందాలని సూచించారు. సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గుట్టల మధ్యనున్న బ్రీత్ మౌంటెయిన్ రిట్రీట్ సెంటర్ (అరబిందో ఆశ్రమం)లో ఆచార్య రవీందర్ బాపూజీ ఆధ్వర్యంలో పిల్లల కోసం నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో భాగంగా 'పాదపూజ' ఉత్సవం శనివారం వైభవోపేతంగా నిర్వహించారు. వేసవి శిబిరంలో పాల్గొన్న పిల్లల తల్లిదండ్రులను ఈ వేడుకకు ఆహ్వానించారు. తల్లిదండ్రులే కనిపించే దైవాలని భావించి పిల్లలు వారి తల్లిదండ్రుల పాదాలను వివిధ నదుల నుంచి తెచ్చిన జలాలతో కడిగారు. పసుపు కుంకుమలతో వారి పాదాలను అలంకరించారు. పూలమాలలను తల్లిదండ్రుల మెడలో వేసి చేతులు జోడించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. తమ పిల్లల భక్తికి మెచ్చిన తల్లిదండ్రులు వారి తలలపై మంగళ అక్షతలు వేసి ఆశీర్వదించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అధికారులు బాధ్యతగా పనిచేయాలి

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** రోడ్డు ప్రమాదాల నుండి ప్రజల ప్రాణాలను కాపాడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని, దీనిలో అన్ని శాఖల అధికారులు బాధ్యత తీసుకుని రోడ్డు భద్రత చర్యల్లో భాగస్వామ్యం అవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ విసి హాల్ నందు జిల్లాలోని ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవే అధికారులు, ఆర్అండ్‌బి, రైల్వే అధికారులు, ఇరిగేషన్, ఆర్డీవో ఎడ్యుకేషన్, డిఎంహెచ్‌వో, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం సంబంధించి జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ జిల్లా ఎస్‌పి కె.నర్సింహాతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల జరిగి ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోకుండా ప్రజలకు అవగాహన కల్పించడానికి రోడ్డు భద్రత అవగాహన కల్పించడానికి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలలో జిల్లా యంత్రాంగం బాధ్యతగా తీసుకుని ప్రజలను, విద్యార్థులను, యువతను చైతన్యవంతం చేయాలని సూచించారు. రహదారులపైన లోపాలను గుర్తించి సవరించాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను అదేశించారు. గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటిలు ఏర్పాటు, పెద్ద ఎత్తున గ్రామాలలో రోడ్డు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులను భాగస్వామ్యం చేసి రోడ్డు భద్రత , రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని, జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభమవుతున్న సందర్భంగా స్కూల్ బస్సులపై తనిఖీలు చేసి బస్సుల ఫిటినెస్‌గా ఉన్నాయో లేదో పరిశీలించాలని రవాణ, పోలీస్ శాఖ అధికారులను అదేశించారు. స్కూల్, దేవాలయ పరిసర ప్రాంతాలలో మాదకద్రవ్యాలు, బెల్టుషాపుల నిర్వహించకూడదని, పాఠశాలల వద్ద ఉన్న పాన్ షాపులపై నిఘాఉంచి అక్కడ ఎలాంటి పాన్ పరాగ్, గుట్కాలు, గంజాయి అమ్మకుండా చూడాలని విద్యాశాఖ అధికారులను అదేశించారు. జిల్లా ఎస్‌పి కె.నర్సింహా మాట్లాడుతూ గ్రామాలలో రోడ్డు భద్రత కమిటిలు ఏర్పాలు చేయాలని, గ్రామ శివార్లలో హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేసుకోవాలని, స్కూల్ జోన్ రూల్స్ పాటించాలని, స్కూల్ బస్సులో ఫిట్‌నెస్‌గా ఉండాలని, ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని, ప్రతి ఒక్కరు హెల్మెంట్, సీట్ బెల్టు పెట్టుకోవాలని, అన్ని కార్యాలయాల వద్ద నో హెల్మెంట్, నో ఎంట్రీ అని బోర్డు పెట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో పౌరులు బాధ్యతగా ఉండాలని, ప్రమాద సంఘటనలో సహాయ సహకారాలు అందించి ప్రాణాలను కాపాడాలన్నారు. ప్రమాదంపై సమాచారం అందించే డయల్ 100, 112, 108 లపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వీటితో పాటు ప్రథమ చికిత్స, గోల్డెన్ హవర్‌పై క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డిఎంహెచ్‌వో వెంకటరమణ, డిఈవో అశోక్, ఆర్డీవో జయప్రకాశ్‌రెడ్డి, డిపివో యాదగిరి, డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ సురేందర్ పాల్గొన్నారు.

## ముగిసిన సమ్మర్ క్యాంప్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని 17వ వార్డులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూకల చారిటబుల్ ట్రస్ట్, బీఎల్ఆర్, ఎన్‌వీఆర్ నిర్వహించిన సమ్మర్ క్యాంప్ శనివారం ముగిసింది. క్రీడాకారుల ఆటపాటలతో అట్టహాసంగా ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపారెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డిలు పాల్గొన్నారు. ఎటువంటి స్వార్ధం లేకుండా ఉచితంగా నెల రోజులపాటు రూ.5వేల ఆహారం ఇస్తూ అదేవిధంగా 200 మందికి టీషర్టులు అందించడం జరిగిందన్నారు. క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇచ్చిన కోచ్‌లను వారు సన్మానించారు.



## జిల్లాలో ఫుడ్ సేఫ్టీ చట్టం ఉల్లంఘనలపై కొరడా



### అదనపు కలెక్టర్ (రెవెన్యూ)జె.శ్రీనివాస్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం2006 నిబంధనలను ఉల్లంఘించిన వివిధ ఆహార వ్యాపార సంస్థలపై నమోదైన 20 అడ్జుడికేషన్ కేసుల్లో మొత్తం రూ. 7.91లక్షలు జరిమానాను అదనపు కలెక్టర్ (రెవెన్యూ)జె.శ్రీనివాస్ విధించినట్లు అధికారులు తెలిపారు.రిటైల్ దుకాణాలు,హోటళ్లు, కిరాణా షాపులు, తయారీ యూనిట్లు,పాల సేకరణ కేంద్రాలు,బేకరీలకు చెందిన కేసులను విచారించిన అనంతరం జరిమానాలు విధించినట్లు తెలిపారు.జిల్లాలో నిర్వహించిన తనిఖీల సందర్భంగాఆహార భద్రతా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఆహార వ్యాపారులపై కేసులు నమోదు చేసి,సంబంధిత ఆధారాలను అడ్జుడికేటింగ్ అధికారికి సమర్పించినట్లు వెల్లడించారు. ఈ కేసుల విచారణ సందర్భంగా సహాయ ఆహార నియంత్రణ అధికారి వి. జ్యోతిర్మయి,జిల్లా ఆహార భద్రతాధికారి ఎన్. శివశంకర్ రెడ్డి హాజరై కేసుల వివరాలను సమర్పించారు. ఈ సందర్భంగా సహాయ ఆహార నియంత్రణ అధికారి వి. జ్యోతిర్మయి మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహార పదార్థాలను అందించడం ప్రతి ఆహార వ్యాపార సంస్థ బాధ్యత అని అన్నారు. ఆహార వ్యాపారులు తమ వ్యాపారానికి అనుగుణంగా తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొంది ఉండాలని,ఆహార భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

## రైతు సంక్షేమానికే ప్రభుత్వం పెద్దపీట

### మేయర్ బుర్రి చైతన్య

### మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన పాలకవర్గ సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేసే విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా మార్కెట్ కమిటీలు ఎంతో కృషి చేశాయని అన్నారు.రైతుల సమస్యలపై మార్కెట్ కమిటీ పాలకవర్గాలు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని పరిష్కరించాలని సూచించారు.నల్లగొండ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం అందిస్తామని పేర్కొన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా పనిచేస్తున్నామన్నారు. వ్యవసాయ మార్కెట్ పరిధిలోని కనగల్ సబ్ మార్కెట్ యార్డులో రూ.1.25 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జూలకంటి వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనాథ రాజు,ప్రత్యేక శ్రేణి కార్యదర్శి రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వాడల జానయ్య,గంటకంపు సైదులు,ఆంజనేయులు, సుంకిరెడ్డి సైదిరెడ్డి, చిట్టిపోలు నాగయ్య,కుక్కడపు శ్రీను,మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.





## వరి కొయ్యలను కాల్చొద్దు

**ప్రజాపక్షం/నడిగూడెం:** వరి కొయ్యలను ఎవరు కాల్చవద్దని మండల వ్యవసాయ విస్తరణ అధికారి రేణుక అన్నారు. శనివారం మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల జరిగే ప్రదేశాన్ని ఏఈవో రేణుక సందర్శించి వరి కొయ్యలను కాల్చడం వల్ల జరిగే అనార్థాలపై అవగాహన కల్పించారు. రైతులు వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల చుట్టుపక్కల రైతులకు చెందిన విద్యుత్ మోటార్లు, కరెంట్ తీగలు, గడ్డివాములు కాలిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. రైతులు వరి కొయ్యలకు నిప్పుపెట్టడం వల్ల భూసారం తగ్గి పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. రైతులు రోటవేటర్‌తో భూమిని దున్ని భూమిలోనే వరి వ్యర్థాలు కుల్లిపోయేలా చేయాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి రణబోతు మల్లారెడ్డి, ఉప సర్పంచ్ కోట శేఖర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## వరి కొయ్యలకు నిప్పు పెట్టవద్దు



**ప్రజాపక్షం/నడిగూడెం:** రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టవద్దని గ్రామసర్పంచ్ గోసుల రాజేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చెన్నకేశవపురం గ్రామంలో రైతులకు, ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి మొత్తలు వాటిని శుభ్రం చేయాలని, నిప్పు పెట్టడం ద్వారా చుట్టుపక్కల రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని అన్నారు. కాలుష్యం పెరిగిపోతుందని, అలాంటి పొరపాట్లు రైతులు చేయవద్దని, ఎవరైనా చేస్తే వారికి జరిమానతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యదర్శి సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణకై పోరాటం చేద్దాం

**ప్రజాపక్షం/కోదాడ:** కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ ప్రజాస్వామ్య విలువల రక్షణ మత సామ్రాజ్య పరిరక్షణ సామాజిక న్యాయం సాధన అనే మహోత్ర లక్ష్యంతో 1970 మే 30న ఏర్పడిన సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిఐటియు) దేశ కార్మిక ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు అన్నారు. శనివారం స్థానిక పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాలలో సిఐటియు జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.రామారావు, కౌలిక పంగు వెంకటేశ్వర్లు, శరబంధరెడ్డి, సిద్దెల రాంబాబు, సత్తిరెడ్డి,శ్రీనివాస్, శేషయ్య, కొండయ్య, వెంకన్న, లక్ష్మి, తిరపయ్య, బొల్లం సైదులు పాల్గొన్నారు.



## సుదీర్ఘకాలం పోలీస్‌శాఖలో సేవలు అందించడం అభినందనీయం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** జిల్లాలోని హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గోపాలరావు ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన కానిస్టేబుల్ వారి కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్‌పి కె.నర్సింహ ఘనంగా సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సుదీర్ఘ కాలం సేవలు అందించడం గొప్ప విషయమని అభినందించారు. ఈ ఉద్యోగ విరమణ అనంతరం వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషాలతో గడపాలని, ప్రజా సేవలో పాల్గొన్నాలని కోరారు. ఉద్యోగ విరమణ అనేది వయసుకే కాని మనసుకు కాదని నచ్చిన పనిలో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మంజుభార్గవి, పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్ఐ రామచందర్, ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, వెల్ఫేర్ ఎస్ఐ సాయిరాం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విజయీభవ ట్రస్టు సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/కోదాడ:** ప్రభుత్వ పాఠశాలలో చదివే పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని ప్రముఖ సినీ నటుడు మిమిక్రి ఆర్టిస్ట్ (ఫన్‌స్టార్) శివారెడ్డి కొనియాడారు. శనివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో విజయీభవ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయీభవ ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కోదాడ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 250 మంది ఉత్తమ విద్యార్థులకు ఆయన చేతులు మీదుగా అవార్డులను అందజేశారు. చారుగండ్ల ప్రవీణ రాజశేఖర్ సభా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శివారెడ్డి మాట్లాడుతూ విజయీభవ ట్రస్టు ద్వారా అందుతున్న విద్యా సేవలు అద్వితీయమని, ఇవి విద్యార్థుల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తాయని పేర్కొన్నారు. పేద విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, మానసిక వికాసం పెంచేందుకు వ్యక్తిత్వ వికాస పాఠాలు బోధించడంతో పాటు ఫలితాలు వచ్చాక ఇలా ప్రతిభ అవార్డులతో సత్కరించడం సమాజానికి ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయీభవట్రస్టు గౌరవ అధ్యక్షులు నీలా సత్యనారాయణ, గౌరవ సలహదారు పైడిమర్రి సత్యబాబు, ఆవోపా జిల్లా అధ్యక్షులు ఇమ్మడి రమేష్, ఆర్యవైశ్య జిల్లా మహిళ అధ్యక్షురాలు గరిణే ఉమామహేశ్వరి, శ్రీధర్, పందిరి సత్యనారాయణ, యాదా శ్రీనివాసరావు, వంగవీటి లోకేష్, ఇరుకుల్ల చెన్నకేశవరావు, వెంపటి వెంకటరమణ, పట్టి నరేందర్, చీదేళ్ల హనుమంతరావు, శంకర్, ఓరుగంటి రమాదేవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని వసతులు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించిందని జిల్లా ఇంటర్ విద్యాధికారి బి.సులోచనరాణి అన్నారు. శనివారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ వి.భాను నాయక్ పదవి విరమణ సన్మానోత్సవంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచినీటి వసతి, మరుగుదొడ్లు, ఎలక్ట్రిఫికేషన్, డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ఇతర ఎన్నో సౌకర్యాలను ప్రభుత్వం కల్పించందన్నారు. దీంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రభుత్వ కళాశాలలో చేరాలని కోరారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలో బోధన జరుగుతుందని, ఇటీవల మెరుగైన ఫలితాలు ప్రభుత్వ కళాశాలలోనే సాధించారని అన్నారు. పదవి విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమే పరిమితమని, భాను నాయక్ కూడా పదవి విరమణ అనంతరం ప్రజలకు సేవ చేయాలని సూచించారు. అనంతరం భాను నాయక్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పి.యాదయ్య, రాజమోహన్, విజయనాయక్, వీడిఎస్ ప్రసాద్, హేమ్లానాయక్, మద్దిమడుగు సైదులు, కెవిఎల్ఎన్‌రావు, ప్రణతి, శ్రీనివాసులు, జానకిరామ్‌రెడ్డి, వెంకన్న, సునిత, నర్సింహచారి, వెన్నెల పాల్గొన్నారు.

## అధికారిగా వచ్చి కుటుంబ సభ్యురాలిగా వెళ్లిపోయిన కార్యదర్శి దివ్యభారతి



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్:** సాధారణంగా ఒక అధికారి బదిలీపై వెళ్తే అది కేవలం పరిపాలన ప్రక్రియ మాత్రమే, కాని నాగులపహాడ్ గ్రామంలో జరిగిన వీడ్కోలు మాత్రం అందుకు భిన్నంగా అక్కడ ఒక అధికారిని కాకుండా, తమ కుటుంబ సభ్యురాలిని సాగనంపుతున్న భావన ప్రతి గ్రామస్తుడి కళ్లలో కనిపించింది. ఐదు సంవత్సరాల మూడు నెలల కాలంలో దివ్యభారతి గ్రామ ప్రజలతో ఏర్పరుచుకున్న అనుబంధం కేవలం అధికారిక విధులకే పరిమితం కాలేదు. గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం సంక్షేమ పథకాల అమలువంటి విషయాల్లో ఆమె చూపిన అంకితభావం ప్రజల హృదయాలను గెలుచుకుంది. ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామ ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు. బదిలీ వార్త తెలిసినప్పటి నుంచి గ్రామస్తుల్లో ఒకింత ఆవేదన నెలకొంది. వీడ్కోలు కార్యక్రమం సందర్భంగా మహిళలు, యువకులు, వృద్ధులు పార్టీలకు అతీతంగా భావోద్వేగానికి లోనయ్యారు. పలువురు గ్రామస్తులు మాట్లాడలేక కన్నీళ్లు పెట్టుకున్నారు. మా మేడం గ్రామానికి ఎంతో సేవ చేశారు. గ్రామ ప్రజల కళ్లలో కనిపించిన ఆ కన్నీళ్లు దివ్యభారతి చేసిన సేవలకు లభించిన నిజమైన గౌరవంగా నిలిచిపోతాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నార్కొటిక్ డాగ్ రోలెక్స్ తనిఖీలు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా రోలెక్స్ అనే నార్కొటిక్ డాగ్ ద్వారా మండల కేంద్రంలోని హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్, పాఠశాలలు, పాన్‌షాపులతో పాటు ఇతర దుకాణాలు, బహిరంగ ప్రదేశాల్లో తనిఖీలు, సోదాలు నిర్వహిస్తున్నామని ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. జిల్లా ఎస్‌పి కె.నర్సింహ ఆదేశాల మేరకు డాగ్ స్క్వాడ్ సిబ్బంది శనివారం మండల కేంద్రంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో గంజాయి లాంటి మాదకద్రవ్యాలు యువతను సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని, గ్రడ్స్‌కు సంబంధించిన సమాచారం పోలీసులకు అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుల వివక్ష నిర్మూలపై అవగాహన



**ప్రజాపక్షం/చివ్వెంల:** పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా కుల వివక్ష నిర్మూలనపై మండల పరిధిలోని గుంజలూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించి, మాల , మాదిగలపై జరుగుతున్న కుల వివక్షను అరికట్టే లక్ష్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లికొండ సైదులు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అగ్రకులాల పేరుతో మాల, మాదిగలపై కుల వివక్ష చూపించడం, గుడి, బడిలేదా ఇతర ప్రజా ప్రదేశాల్లో అవమానకరంగా మాట్లాడటం , వివక్షతో ప్రవర్తించడం జరిగితే వెంటనే గ్రామ పంచాయతీ, సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. కుల వివక్షను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. పాలకవర్గ సభ్యులు మొలుగూరి శ్రావణి, దొనకొండ మహేష్, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, దురాజ్‌పల్లి క్లస్టర్ ఏఈవో మానస, పంచాయతీ కార్యదర్శి బాబు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, జిపివో కల్పన పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో పిల్లలను చేర్పించాలి




**ప్రజాపక్షం/గరిడేపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలను ప్రత్యేక దృష్టితో చూస్తూ అంగన్‌వాడీల బలోపేతానికి అధిక నిధులను కేటాయిస్తున్నందున, వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అంగన్‌వాడీ టీచర్ పోకల వెంకమ్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలో పిల్లలను చేర్పించడం ద్వారా అనేక రకాల ప్రయోజనం కలుగుతుందని, అంగన్‌వాడీల ద్వారా ప్రతిరోజు పౌష్టికాహారం లోపం లేకుండా చూసుకోవచ్చని, నర్సరి విద్యను కూడా అందిస్తున్నామని అర్హులైన పిల్లలను అందరిని అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో అమరారపు సత్యావతి, జంగం అనిత, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పోచంపల్లి మండలం శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మొద్దు సంపత్ రెడ్డికి రూ.60 వేల చెక్‌ను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ అందజేశారు. మండల నాయకులు చుక్క శంకర్ రావుల లింగస్వామి, యూత్ నాయకులు వంశీలు ఆయన వెంట ఉన్నారు.

## పంట అవశేషాలను తగలబెట్టొద్దు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** పంట వ్యర్థాలను కాల్చడం పర్యావరణం పై ప్రతికూల ప్రభావం చూపుతుందని, రైతులు పంట అవశేషాలను పొలాల్లో తగలబెట్టకుండా శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని మండల వ్యవసాయ అధికారి పూజ సూచించారు. పంట కోత అనంతరం మిగిలిపోయే వరి తదితర పంటల అవశేషాలను తగలబెట్టడం వల్ల నేల సారవంతత తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. నేలలోని సూక్ష్మ జీవులు నశించి భూమి ఉత్పాదకతపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యలపై నిరంతరం శ్రమిస్తున్న సర్పంచ్ విక్రమ్



**ప్రజాపక్షం/రామన్నపేట :** మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామంలో తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని 4వ వార్డు రైతువేదిక వద్ద ఉన్న బోర్ కు మోటార్ అమర్చి పైప్ లైన్ వేసి ప్రజల త్రాగునీటి సమస్యలు తీర్చుతున్న గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ను ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, 4వ వార్డ్ సభ్యులు చిన్నలచ్చి శంకరమ్మ, యువనాయకులు సింగణబోయిన గణేష్, పగుడాల సుదర్శన్, నీరుడు వెంకటేష్, బండారు దుర్గయ్య, భూతం బిక్షపతి, రాస సత్తయ్య, నక్క వెంకటేష్, గర్ధాస్ కరుణాకర్, మాజీ ఏఎంసి డైరెక్టర్, గోళ్లపల్లి యాదయ్య, రాధారపు పద్మ, దొంత నర్సింహా, రాగిరి మల్లేశం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్లు అమ్మినా, నిల్వచేసినా చర్యలు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్లు అమ్మినా నిల్వచేసినా కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ అజయ్ బాబు హెచ్చరించారు. పురపాలకే కేంద్రంలో శనివారం పురపాలక కేంద్రంలో రీఫిలింగ్ చేసే కేంద్రాలపై ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో చిన్న బజారులో రైడ్ చేసి 14 డొమెస్టిక్, 3 కమర్షియల్ అక్రమంగా నిల్వచేసిన సిలిండర్లను సీజ్ చేసి వ్యక్తులపై కేసు నమోదు చేశారు. పోలీస్ కానిస్టేబుల్ నర్ర ప్రభాకర్ కొండల యాదవ్ రైడింగ్‌లో పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లు అందజేత

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక మహిళ వారోత్సవాల్లో భాగంగా శనివారం నేరేడుచర్ల మండల సమాఖ్య కార్యాలయంలో ఉల్లాస్ వయోజన విద్యలో పాస్ అయిన వారికి ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. వీరికి ఉల్లాస్ వయోజన విద్యలో భాగంగా ఫిబ్రవరి నెలలో పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.



## అక్రమ వసూళ్లతో వినియోగదారుల ఇబ్బందులు




**ప్రజాపక్షం/రామన్నపేట :** ప్రముఖ కంపెనీలైన శ్రీ బాలాజీ ఏజెన్సీ చిట్యాల అదేవిధంగా రామన్నపేట మండల ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ శ్రీ అభయాంజనేయ గ్యాస్ ఏజెన్సీ వారు ప్రజల నుండి అక్రమంగా 60 రూపాయలను వసూలు చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తూ వారి సొంత జేబులోకి వేసుకుంటున్నారు. ఎందుకు అదనంగా తీసుకుంటున్నారని డెలివరీ చేయడానికి వచ్చినటువంటి ఆ డెలివరీ వారిని అడిగితే,వారు చెప్పే సమాధానం ఆటో చార్జి రూ.30, ఏజెన్సీ డెలివరీ బాయ్ రూ.30 తీసుకుంటాం కచ్చితంగా ఇది మా హక్కు అని చెప్పేసి మాట్లాడుతున్నారు. అయితే కంపెనీ సంబంధించినటువంటి ఏదైతే ఉందో లా దాంట్లో రూ.969 మాత్రమే చెల్లించాలని వారు చెప్తున్నారు. వీరు అదనంగా రూ.60 తీసుకుంటున్నారు సామాన్య ప్రజలు ఇవాళ పెరుగుతున్నటువంటి గ్యాస్ ధరలను చూస్తే కొనేటువంటి పరిస్థితుల్లో లేరు దానికి అదనంగా కంపెనీ వారు రూ.60 వసూలు చేయడం అనేది ఎంతవరకు సమంజసం. సాధారణ ప్రజలు నేడు గ్యాస్ కొనాలంటేనే భయపడుతున్న పరిస్థితుల్లో ఏజెన్సీ వాళ్ళు ఇలా చేయడం ఎంతవరకు కరెక్ట్ సొంత లాభం చూసుకుంటూ సాధారణ ప్రజలకు అసౌకర్యాలు కల్పిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నటువంటి ఏజెన్సీల పైన తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

## మహిళా సంఘాలు ఎదురులేని శక్తిగా ఎదగాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల ద్వారా మహిళా సంఘాలు ఎదురులేని శక్తిగా ఎదగాలనీ పోచంపల్లి ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పోచంపల్లి మండల కేంద్రంలో మహిళా సమైక్య కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 వ రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరైన జిఆర్‌సి సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళకు మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేస్తుందని తెలిపారు. మంత్రి సీతక్క సీఈవో దివ్య దేవరాజన్ లసహకారంతో ప్రతి కుటుంబం ఎలాంటి విభేదాలు లేకుండా ఉండాలనే సంకల్పంతో జండర్ సమానత్వం ఉండాలని సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రతి మహిళ అక్షరాస్యత సాధించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై లైలా ఏపీఎం తౌరియా నాయక్, ఏపీఓ కృష్ణమూర్తి, సర్పంచ్‌లు ఫకీరు లతా నర్సిరెడ్డి, సామ రవీందర్ రెడ్డి, మచ్చ శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షురాలు పారిజాత, కోశాధికారి లాస్య సిసిలు కే.మల్లేష్, వసంత లక్ష్మి, ఎంఎస్‌ఏ భార్గవి, వివిధ సంఘ బంధాల అధ్యక్షురాళ్ళు వివోఏలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నల్ల బస్వయ్య



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా నల్ల బస్వయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణ కేంద్రంలో ఉన్న భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో శనివారం జరిగిన ఎన్నికలలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా పబ్బాల బస్వయ్య, బండారు బస్వయ్య, ప్రధాన కార్యదర్శిగా చెర్కు ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా ఎర్రబోతు మధుసూదన్, కోశాధికారిగా ఒంటెద్దు నరసింహ, కార్యవర్గ సభ్యులుగా ఒంటెద్దు సత్యనారాయణ, కందుకూరి కిషన్, పడిగెల ఆనంద్, అబ్బ బత్తిని రమేష్, బండారి భాస్కర్, కొత్త బాలకృష్ణ, గౌరవ అధ్యక్షులుగా పెద్దల యాదయ్య, ఎర్ర బిక్షపతి, గౌరవ సలహాదారులుగా పబ్బు యాదగిరి, అబ్బబత్తిని నారాయణ, సభ్యులుగా కొమ్ము రమేష్, కొత్త నరేష్, బండారు బన్ని, ఒంటెద్దు లింగస్వామి, కుమార్, మానేమోని లింగ స్వామి, సురేష్, గోరుగంటి నరసింహ, ఒంటెద్దు బాలకృష్ణ, పెద్దల శ్రీను, రావుల రాజు, సుంకరి సత్తయ్య, సుంకరి కృష్ణ, దేవరాజు, మహేష్, కొమ్ము చంటి, గోదాసు రాజు, పానేమోని బాలరాజు, ఒంటెద్దు ప్రశాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ అసోసియేషన్ నియమ నిబంధన ప్రకారం నడుచుకుంటామని తెలుపుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు.

## నాగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన చిప్పలపల్లి నాగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య యశోదకు రెండు కళ్ళు కనిపించవు. ఆ కుటుంబ దీన స్థితిని తెలుసుకుని చలించిపోయిన 2005/2006లో అడ్డగూడూరు జెడ్పీహెచ్‌ఎస్ పదవ తరగతి చదువుకున్న స్నేహితులు అందరూ కలిసి రూ.50,000 ఆర్థిక సహాయాన్ని సేకరించారు. శనివారం కోటమర్తి గ్రామంలోని యశోద ఇంటికి వెళ్లి ఆ మొత్తాన్ని అందజేసి, ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. మేమంతా ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా యశోద మాట్లాడుతూ కష్టకాలంలో నాకు ఆర్థికంగా, మనోధైర్యంగా చేయూతనిచ్చిన నా స్నేహితులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అని తెలిపారు. గ్రామస్తులు, స్థానికులు స్పందిస్తూ పదవ తరగతి మిత్రుల సేవా భావాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలెంల సైదులు, తుప్పతి బీరప్ప, చిప్పలపల్లి నాగరాజు, బాలెంల నరేష్, దప్పు వెంకన్న, పోలేపాక ఉపేందర్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.




## ప్రీ ప్రైమరీ పాఠశాలగా పెంచికల్ దిన్నె ప్రాథమిక పాఠశాల

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** గ్రామ పిఎస్ పాఠశాల 2026/27 విద్యా సంవత్సరానికి ఫ్రీ ప్రైమరీ పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలివేలు తెలిపారు. శనివారం మండల పరిధిలోని పెంచికన్నదిన్నే గ్రామంలో ప్రభుత్వ ఆమోదంతో పెంచికల్ దిన్నె ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల విద్యాభోధనతో చిన్నారులకు ప్రాథమిక స్థాయినుండే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. చిన్నారుల విద్యాభ్యాసానికి అనుకూలంగా అకర్షణీయమైన తరగతి గదులు, ఆట వస్తువులు, విద్యా సామాగ్రి అందుబాటులో ఉంటాయన్నారు. పెంచికల్ దిన్నే గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తమ చిన్నారులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని ధర్నా



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు వాస పల్లయ్య అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో నేరేడుచర్ల ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు ఇల్లు గడవడం కష్టంగా ఉందన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేసి, కార్మికులకు భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు చందనబోయిన లక్ష్మి, పావని, వాస కరుణాకర్, టియుసిఐ జిల్లా నాయకులు రంజాన్, విజయ్, సైదులు, సయ్యద్ జానిబేగం, మరియమ్మ, అలివేలు, పుల్లమ్మ పాల్గొన్నారు.

## టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం




**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామంలో టీబి ముక్త భారత్ అభియాన్ (టిబిఎంబిఎ)100 రోజుల కార్యక్రమం మునిపంపుల పరిధిలోని ఏఏఎం నీర్నెముల పిహెచ్‌సి ఆధ్వర్యంలో బొగారం గ్రామంలో నిర్వహించగా ఈ శిబిరాన్ని బోగారం సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బోగారం గ్రామ ఉపసర్పంచ్ బైకానీ ఉమా మహేష్ యాదవ్, ఐదవ వార్డు మెంబర్ నేరటి మానస సురేష్ యాదవ్, మేడి కృష్ణ, గోగు మహేష్ యాదవ్‌తో పాటు గోపాల్ (ఎంపిహెచ్ఈఓ), జానకి (ఎస్‌టిఎస్), అశ్విని(ఎస్‌టిఎల్ఎస్), కవిత (ఎంపీహెచ్ఏ), రత్న (ఎంపిహెచ్ఏ), ఆశా కార్యకర్తలు, ఉమేష్ పాల్గొన్నారు.

## బిటిరోడ్డు పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/పాలకవీడు:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సర్పంచ్ బాణోతు మంగమ్మ అన్నారు. శనివారం మండలంలోని హన్మయ్యగూడెం నుంచి బెట్టేగూడెం వరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన బిటి రోడ్డు ప నులకు నాగిరెడ్డిగూడెం సర్పంచ్ మందా నాగయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సోమ్లానాయక్, ఉపసర్పంచ్ ఒంటెద్దు సైదిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కేశవరెడ్డి, చామల వెంకయ్య, శ్రీను, కరుణాకర్ పాల్గొన్నారు.



## మహిళల ముఖంలో చిరునవ్వే మా సంతోషం

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా పేద ఆడబిడ్డలకు ఆత్మగౌరవంతో పాటు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే మా లక్ష్యమని, మహిళల ముఖ్యంలో చిరునవ్వే మా సంతోషమని 27వ వార్డు కౌన్సిలర్ చిరివెళ్ల లక్ష్మి కాంతమ్మ అన్నారు. శనివారం అర్హులైన మహిళలకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు నీలిరంగు డిజైనర్ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ సాధికారత, సంక్షేమ కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, ప్రతి మహిళకు ప్రతి పథకం అందించే బాధ్యత మాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిలు శివ, నాగేశ్వరి, పలగాని ఇందిర పాల్గొన్నారు.

## టిపిసిసి మీడియా కో-ఆర్డినేటర్‌పై దాడి



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : పోచంపల్లి పట్టణానికి చెందిన టిపిసిసి మీడియా కోఆర్డినేటర్ గుత్తి బాలశంకర్ పై కొందరు వ్యక్తులు కుట్రపూరితంగా కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తనకు ఫోన్ చేసి ఇంటి వద్దకు వచ్చి మాట్లాడుకుందామని చెప్పారు. కారులో బయలుదేరి వెళ్లేసరికి అక్కడ ముందే కాచుకొని కొంతమంది వ్యక్తులు కూర్చున్నారు. బాధితుడు కారు దిగి డోరు తీసి దిగేసరికి దుండగులు ఒక్కసారిగా దాడి చేసి పిడుగులు గుద్దుతూ కరలతో దాడి చేసి కంటి వద్ద మొఖంపై తీవ్ర గాయాలు చేశారు. ఎంత వాదించిన వినకుండా ప్రాణాలు తీస్తామని బెదిరించారు. కొంతమంది వ్యక్తులు వచ్చి చెదరగొట్టి అక్కడి నుంచి తిరిగి ఇంటికి వచ్చి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు. దుండగులపై చర్యలు తీసుకోవాలంటూ కోరారు.

## ఆర్థిక సాయం

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మసాన్‌పల్లి గ్రామానికి చెందిన ఏలిపెద్ది కరుణాకర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ ఆదేశానుసారం శనివారం కరుణార్‌రెడ్డి కుటుంబాన్ని ఫౌండేషన్ సోషల్ మీడియా కన్వీనర్ మలిపెద్ది విక్రమ్‌రెడ్డి, మండల ఇంచార్జీ మల్లెపాక మదన్‌మోహన్‌లు పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ రూ. 5016లను ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాందయాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, సిద్దారెడ్డి, హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సమస్యల పరిష్కారానికి ముందడుగు జెండర్ రిసోర్స్ సెంటర్



ప్రజాపక్షం/దేవరకొండ; మహిళ సాధికారతకు కృషి చేయడమే కాకుండా వారికి ఏ సమస్య వచ్చినా అండగా నిలిచేందుకు ప్రభుత్వం జెండర్ రిసోర్స్ సెంటర్లను చేపడుతుందని డిఆర్‌డివో పిడి శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజా పాలన ప్రగతి నివేదికలో డిఆర్డిఏ, గ్రామీణ పేదరిక నిర్మూలనసంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుటుంబ సలహా కేంద్రం (జెండర్ రిసోర్స్ సెంటర్) ను దేవరకొండ పట్టణంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన శేఖర్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలు, సమాజంలో చోటు చేసుకుంటున్న పలు ఘటనలతో అతివలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కలత చెందడం మినహాఎవరికి చెప్పుకోలేక వారిలో వారే కుమిలిపోయి మానసికంగా కుంగిపోతున్నారని తెలిపారు. ఇలాంటి వారందరికి జెండర్ రిసోర్స్ సెంటర్ ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. సమాజంలోని స్త్రీలు ఎవరైనా సరే ఈ కేంద్రాన్ని ఆశ్రయించి సాయం పొందవచ్చని అన్నారు. అలాగే 72 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. అనంతరం జెండర్ కమిటి సభ్యులను, మండల సమాఖ్య ఓబిలను, వివోఏలను సన్మానించారు. అంతకు ముందు కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో డానియల్, సిఐ వెంకట్‌రెడ్డి, సెర్ప్ పిఎం లింగంగౌడ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, ఏపిఎం విజయలక్ష్మి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రాంసింగ్, సిడిపివో చంద్రకళ, సిసిలు, జెండర్ కమిటి సభ్యులు, వివోఏలు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని కులం, మతం ప్రాతిపదికన పాలించే శక్తులకు బుద్ధి చెప్పాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: దేశాన్ని కులం, మతం ప్రాతిపదికన పాలించే శక్తులకు ప్రజలు బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని లేబర్ అడ్డా వద్ద కార్మిక జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. సీఐటీయూ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కేవలం కార్మికుల వేతనాల పెంపు, నియామకాల పరిరక్షణ కోసం మాత్రమే కాకుండా కార్మిక వర్గాన్ని సమాజ మార్పు దిశగా చైతన్యపరిచే శక్తిగా ఎదిగిందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచే ప్రైవేటీకరణ ప్రజా సంపదను కార్పోరేట్ సంస్థలకు అప్పగించే కార్పోరేటీకరణ ఉద్యోగ భద్రతను దెబ్బతీసే లేబర్ కోడ్‌లు, వాటి నిబంధనలు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానాల వల్ల కార్మిక వర్గాన్ని అసంఘటితగా మార్చే కుట్రలను సీఐటీయూ వ్యతిరేకిస్తుందన్నారు. కార్యక్రమంలో మల్లు గౌతంరెడ్డి, రవినాయక్, మల్లయ్య, లక్ష్మి నారాయణ, నాయుడు, సయ్యద్, వెంకటయ్య, కేశవులు, రవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా నేతల వ్యాపార సామ్రాజ్యాలపై మళ్లీ ఉద్యమిస్తాం




ప్రజాపక్షం/ మిర్యాలగూడ: తెలంగాణ ప్రాంతంపై పదే పదే విషం చిమ్మే ఆంధ్ర ప్రాంత రాజకీయ పెట్టుబడిదారుల వ్యాపార సామ్రాజ్యాలపై ప్రత్యేక తెలంగాణ ఉద్యమ తరహాలోనే మళ్లీ దాడులు చేయడానికి సిద్ధమవుతామని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రాలో నిర్వహించిన టీడీపీ మహానాడు సభలో కొందరు స్వార్ధపరులు తెలంగాణ రాష్ట్రాన్ని కించపరిచేలా మాట్లాడడం దుర్మార్గమన్నారు. అలాంటి ద్రోహులను తెలంగాణాలో అడుగుపెట్టనివ్వద్దన్నారు. ఇక్కడి సామాన్యుల సొమ్ముతో ఆసుపత్రులు, కార్పోరేట్ సంస్థలు నడుపుకుంటూ తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికైనా వారు తమ వ్యాపారాలను ఆంధ్రాకు తరలించుకోవాలన్నారు. సమావేశంలో దాసరాజు జయరాజు, జక్కా నాగేశ్వర్‌రావు, రవీందర్‌గౌడ్, ప్రణయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా అంగన్‌వాడీలు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాలను కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దిందని, అందు కోసం ఫర్నీచర్, బుక్ షెల్ఫ్, ప్రీస్కూల్ కిట్లను సరఫరా చేసిందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. శనివారం గూడూరులో అమ్మమాట అంగన్‌వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించగా ఆమె అంగన్‌వాడి విద్య ముగించుకున్న ఐదేళ్లలోపు పిల్లలకు సర్టిఫికెట్లు అందించారు. మూడేళ్లు నిండిన పిల్లల పేర్లను కేంద్రాల్లో నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. చిన్నారుల ఎత్తు, బరువులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు వనజ, సుజిత, లక్ష్మి, కిష్టమ్మ, మణెమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బెల్టులు పంపిణీ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో సుమన్ షోటోఖాన్ కరాటే అకాడమి ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన కరాటే క్రీడాకారులకు బెల్టులను, సర్టిఫికెట్లను సుమన్ షోటో ఖాన్ కరాటే అకాడమి జాతీయ అధ్యక్షుడు, 18వ వార్డు కౌన్సిలర్ బూడిద సైదులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో కరాటే ప్రతి ఒక్కరికి అవసరమని, ప్రతి ఒక్క మహిళ కరాటే నేర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పుట్టపాక శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.





## ప్రజలు సుభిక్షంగా ఉండాలని సామూహిక ప్రార్ధనలు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని తెలంగాణ మెన్, ఉమెన్ పాస్టర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సభ్యులు దైవ సేవకుల సదస్సులో భాగంగా శనివారం గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించి బిషప్‌లు, పాస్టర్లు, సంఘ పెద్దలు సామూహిక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు, బిషప్, సంఘసంస్కర్త ధీరావత్ హన్యా నాయక్ మాట్లాడుతూ ఎండలు తగ్గి వర్షాలు సమృద్ధిగా కురవాలని, నిత్యావసర ధరలు అదుపులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను నియంత్రించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచంలో శాంతి స్థాపన అత్యంత కీలకమన్నారు. యుద్దాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. కార్యక్రమంలో రమాబాయి, బెంజిమెన్, సామ్యేలు, జనార్ధన్, సుధారాణి, ఆనందరాజు, ఎలిశమ్మ, లక్ష్మమ్మ, రుతమ్మ, అశోక్, వెంకట్రామ్, సైదానాయక్, పంతుల్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై ఉల్లాస్ కార్యక్రమం

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం మహిళ వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆర్థిక అక్ష్యరాస్యతపై ఉల్లాస్ ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ ఐలయ్య మాట్లాడుతూ ఆర్థిక అక్ష్యరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు ప్రతి రోజు సంపాదించిన దానిలో కొంత మేర పొదుపు చేయడం ద్వారా మునుముందు ఆర్థిక ఇబ్బందులు లేకుండా సజావుగా జీవనం ముందుకు వెళుతుందని తెలిపారు. డబ్బులను సొంతగా, పొదుపు సంఘాల ద్వారా కూడా పొదుపు చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం బంధం అధ్యక్షురాలు, ఏపిఎం, సిసిఎస్, ఎమ్ఎస్‌సివో, ఎఫ్‌పిబో, సివో, మహిళా స ంఘం సభ్యులు, సీఆర్పిలు, మహిళలు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులకు సన్మానం




ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం సేవలందించిన అధికారుల వల్లే శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నాయని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ఎస్ఐ ఖలీలుద్దిన్ ఖాన్, ఏఎస్ఐలు మట్టయ్య, రమేష్, యాదగిరి, శేఖర్ రెడ్డిలను ఎస్పి ఘనంగా సన్మానించారు.ప్రజల రక్షణ కోసం కుటుంబాలకు దూరంగా ఉంటూ పూర్తి ఆరోగ్యంతో రిటైర్ కావడం గొప్ప విషయమని కొనియాడారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఏఓశివ ప్రసాద్, ఎస్‌బి సిఐ ఆది రెడ్డి,ఆర్ఐ సంతోష్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు జయ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన గీత కార్మికులందరికీ పెన్షన్లు

ప్రజాపక్షం/మునుగోడు: 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికులందరికీ వృత్తి పెన్షన్లు ఇవ్వాలని గీతపని వారల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సురిగి చలపతి ప్రభుత్వాన్ని కోరారు.శనివారం స్థానికంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ సుమారు నాలుగున్నర సంవత్సరాల నుంచి పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. 50 నుంచి 55 సంవత్సరాలు పూర్తయినా కూడా కొత్త పెన్షన్లు ఇవ్వడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని మండిపడ్డారు.ఇప్పటికైనా అర్హులను గుర్తించి దరఖాస్తు చేసుకున్న గీత వృత్తిదారులకు పెన్షన్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. తాటి చెట్లపై నుంచి పడి అంగవైకల్యానికి గురైన వారికి, మరణించిన వారి కుటుంబాలకు ఎలాంటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.ఈకార్యక్రమంలో ఆసంఘం నాయకులు బొమ్మరబోయిన లాలు,మాధగోని మల్లయ్య,వనం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## విఓఎల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/నాంపల్లి :** మండల కేంద్రంలో గత 13 రోజులుగా వీఓఏలు చేపడుతున్న సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం బీఆర్టీయూ మద్దతు తెలిపింది. బిఆర్టియూ నాయకుడు బాషిపాక రామన్న మాట్లాడుతూ వీఓఏల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వీఓఏ లకు కనీస వేతనం రూ.20వేలు ఇవ్వాలని,సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సీసీలుగా పదోన్నతులు కల్పించాలని, అలాగే సాధారణ ఆరోగ్య బీమా కల్పించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో నాంపల్లి సర్పంచ్ నక్క చంద్రశేఖర్,సర్పంచులు కడారి శ్రీశైలం యాదవ్,నడింపల్లి యాదయ్య,నాయకులు సర్దార్ నాయక్, కర్నె యాదయ్య,మేకల దేవేందర్,నాంపల్లి సంజీవ, గౌరు కిరణ్, పచ్చిపాల ఆంజనేయులు,హనుమంతు,వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వఉద్యోగుల పిల్లలను సర్కార్ బడిలో చేర్పించేలా చట్టం తీసుకురావాలి

**ప్రజాపక్షం/మర్రిగూడ :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమం మొక్కుబడిగా సాగుతోందని ఎంఆర్పిఎస్ జిల్లా నాయకుడు జిల్లా తిరుమలేష్ మాదిగ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించకుండా ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యానికి వారే మొదటి కారణంగా నిలుస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు తమ పిల్లలను సర్కార్ బడుల్లో చేర్పించకుండా బడిబాట పేరిట ఇంటింటికీ తిరిగి పిల్లల్ని చేర్పించమని కోరడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రభుత్వానికి నిజంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ ఉద్యోగులందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించేలా,అలా చదివిన వారికే ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## అంగన్‌వాడీలోనే పౌష్టికాహారం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** అంగన్‌వాడీ పాఠశాలల్లోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు కావాల్సిన పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని అంగన్‌వాడీ టీచర్ ఆకుల రజిని తెలిపారు. అంగన్‌వాడీ బాడిబాట కార్యక్రమంలో బాగంగా 5వ, 7వ కేంద్రాల పరిధిలోని విద్యార్థుల ఇండ్లకు వెళ్లి అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులను చేర్పింస్తే పొందే ప్రయోజాలను టీచర్లు వివరించారు. ప్రతిరోజు కేంద్రానికి వచ్చే విద్యార్థులకు ఆటపాటలతో పాటు నాణ్యమైన విద్యను, ఉదయాన్నే ఉడకబెట్టిన గుడ్డును, పౌష్టికాహారాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తామన్నారు. అంతేకాకుండా ఎన్నో పోషకాలతో కూడిన మురుకులు స్నక్స్ అందిస్తామని, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్య బోధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.



# బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, జిల్లా ఎస్‌పి కె.నర్సింహ



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** కిశోర బాలికలు ఇలాంటి చక్కని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, జిల్లా ఎస్‌పి కె.నర్సింహాలు కోరారు. శనివారం సూర్యాపేటలోని స్నేహ మాక్ పార్లమెంట్‌లో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99రోజుల వారోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన స్నేహ మాక్ పార్లమెంట్ కార్యక్రమం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహించారు. ఈ ముగింపు వేడుకలకు వారు పాల్గొని మాట్లాడారు. పట్టుదల, వ్యక్తిత్వ వికాసం, మంచి అలవాట్లతోనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని వివరించారు. అనంతరం బాలికలందరూ కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖలకు సందర్శించి జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన

ఈ మాక్ పార్లమెంటరీ లో సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల నుండి 15 నుంచి 18 సంవత్సరాల వయసు గల 212 మంది కిశోర బాలికలు సభ్యులుగా పాల్గొన్నారు. జక్కులి రూప స్నేహచంద్ర స్పీకర్‌గా వ్యవహరించిన ఈ సభలో బాలికల ప్రజాస్వామ్య వ్యవస్థ, నాయకత్వ లక్షణాలు, సమాజంలోని పలు కీలక సమస్యలపై చర్చించారు. కిశోర బాలికల ప్రగతి, సంఘాల స్థితిగతులు, బాలికల భద్రత, రక్షణ, విద్య, బడి మానేసిన బాలికలను తిరిగి పాఠశాలలో చేర్పించడం, ఓపెన్ స్కూల్ అవకాశాలు, పారిశుధ్యం, అరోగ్య, ఐరన్ మాత్రలు , శానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ, రవాణ సౌకర్యాలు, పాఠశాలలో మౌలిక వసతుల, స్నేహ సంఘాల బలోపేతంపై చర్చించారు. ప్రజాప్రతినిధుల తరహాలోనే బాధ్యతలను అర్ధం చేసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన అంశాలపై తీర్మాణాలు చేశారు.

ముగిసిన 99 రోజుల వారోత్సవాలు

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మే 25 నుండి ప్రారంభమైన వారోత్సవాలలో బాగంగా జిల్లా వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మే 25న గ్రామ, మండల, కొత్త ఐఎంఎస్ భవనాల శంకుస్థాపన, మే 27న సౌర విద్యుత్ ప్లాంట్ల ప్రారంభోత్సవం, జనరల్ బాడీ సమావేశాలు, మే 28న ఇంక్యుబేటర్ కార్యక్రమాల ప్రారంభం, రుణ మేళాలు, మే 29న జీవనోపాధి యూనిట్ల స్థాపన, సామాజిక సమీకరణ మే 30న ఉపాధి కార్యక్రమం, కిశోర బాలికల ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో ఆర్. సన్యాసయ్య, డిఎంహెచ్‌వో వెంకటరమణ, డిఈవో అశోక్, డిడిడిటివో శంకర్, అడిషనల్ డిఆర్‌డివో ఎ.సురేష్, డిపిఎం, ఎపిఎంలు, సిసిలు, సఖి భరోసా కేంద్రం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో మహిళా వారోత్సవాలు




**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము;** నేరేడుగొమ్ము మండల పరిధిలోని పూతల్‌రామ్‌తండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళ వారోత్సవాలలో భాగంగా శనివారం సూపర్‌వైజర్ చిట్టెమ్మ ఆధ్వర్యంలో అవగాహక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని అంగన్‌వాడీ కేంద్రాలలో ఆటలు పాటలతో కూడిన విద్యను అందించడమే కాకుండా పౌష్టికాహారం అందిచండం జరుగుతుందని తెలిపారు. కిషోర బాలికలకు వారి తల్లితండ్రులకు ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతే ఆడ పిల్లలకు వివాహాలు చేయాలని, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్ధాలను తల్లిదండ్రులకు వివరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రూప్లి, తల్లిదండ్రులు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# పేద యాదవ్ విద్యార్ధులకు ఉన్నత విద్యే లక్ష్యం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ప్రతి పేద యాదవ విద్యార్ధిని, విద్యార్ధులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, వారి విద్యాభివృద్ధికి తోడ్పటడమే శ్రీకృష్ణ సేవా ట్రస్టు ప్రధాన లక్ష్యమని మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, శ్రీకృష్ణ సేవా ట్రస్టు చైర్మన్, కౌన్సిలర్, ప్రముఖ వైద్యులు ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐఎంఎ ఫంక్షన్ హాల్‌లో జరిగిన శ్రీకృష్ణ సేవాట్రస్టు ఆధ్వర్యంలో పదవ తరగతిలో 500 మార్కులుపైగా సాధించిన యాదవ విద్యార్ధిని, విద్యార్ధులకు కెరిర్ గైడెన్స్, నగదు పురస్కారం జనరల్ బాడీ సమావేశంలో వారు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. విద్యే సమాజాభివృద్ధికి మూలస్తంబమని, ఆర్ధిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క విద్యార్ధి కూడా చదువులకు దూరం కాకుడదనే సంకల్పంతో గ్రామీణ ప్రాంత విద్యార్ధులను ప్రోత్సహించడానికి ట్రస్టు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పేద, ప్రతిభావంతులైన యాదవ విద్యార్ధులకు విద్యా సహాయం అందించడం వారి ఉన్నత విద్య కోసం అవసరమైన మార్గదర్శకత్వం కల్పించడం ట్రస్టు ప్రధాన బాధ్యత అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్ధులు కూడా తమ ప్రతిభతో దేశ, విదేశాల్లో రాణిస్తున్నారని, అలాంటి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు విద్యార్ధులు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. శ్రీకృష్ణ సేవాట్రస్టు ద్వారా మూడేళ్లలో 277 విద్యార్ధులకు గానూ 9లక్షల 88వేల రూపాయలు అందజేశామని, ఏడాది 500 మార్కులకు పైగా సాధించిన 67 మంది విద్యార్ధులకు 4వేల చొప్పున రెండు లోల 52వేల రూపాయల నగదు పురస్కారంతో పాటు మెమోంటోలను అందజేశామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టెజానయ్యయాదవ్, ట్రస్టు సభ్యులు పోలేబోయిన నర్సయ్య యాదవ్, మర్యాద సైదులుయాదవ్, వజ్జె వీరయ్య యాదవ్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మట్టపల్లి రాముయాదవ్, చల్లా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి బడుగుల శ్రీనివాస్‌యాదవ్, మాజీ జడ్పిటిసిలు సుంకరబోయిన శ్రీనివాస్‌యాదవ్, శీలం సైదులుయాదవ్, జడల నాగరాజు, దొంగర మహేష్, అల్లి నాగయ్య పాల్గొన్నారు.



## సమానత్వంపై అవగాహన అవసరం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** సమాజంలోని సహజ సమానత్వం పై ప్రతి ఒక్కరికి అవగాహన ఎంతో అవసరమని హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ మున్సిపాలిటి పరిధిలోని 9వ వార్డు గోవిందపురంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సిలను ఎవరైన వివక్షతకు గురిచేసిన లేక ఎవరైనా సమానత్వం పాటించకపోవడం వల్ల జరగబోయే పరిణామాల పై వివరించారు. వార్డులో కావాల్సిన మౌలిక సదుపాయలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే గోవిందపురం వాసులకు కావాల్సిన మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తామన్నారు. కమిషనర్ బి.శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ ధనమ్మ, రెవిన్యూ, ఎలక్ట్రిసిటి, హెల్త్ డిపార్ట్‌మెంట్, పురపాలక సంఘం అన్ని విభాగాల అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు, ఇంటర్నేషనల్ అవార్డుకు ఎంపికైన మేగవత్ చందు నాయక్

**ప్రజాపక్షం/మర్రిగూడ:** సామాజిక సేవలకు గాను వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డుతో పాటు గౌరవ డాక్టరేట్,ఇంటర్నేషనల్ అవార్డుకు గిరిజన విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు మేగవత్ చందు నాయక్ ఎంపికయ్యారు.జూన్ 15న హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్, బొగ్గులకుంటలో జరిగే అవార్డుల ప్రదానోత్సవంలో ఆయనకు ఈఅవార్డులు అందజేయనున్నట్లు స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ శనివారం తెలిపారు.2017 నుంచి 2026 వరకు చందు నాయక్ చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి విద్యార్థులు, దివ్యాంగులు, నిరుపేదలకు చేస్తున్న సేవలకు గాను ఈఅవార్డులకు ఎంపిక చేసినట్లు రతెలిపారు.ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిథులు హాజరవుతారని,కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.అవార్డుకు ఎంపికైన చందు నాయక్‌కు ఆయన అభినందనలు తెలిపారు.

## మున్సిపాలిటీలో సమస్యలకు పరిష్కారం



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మున్సిపాలిటిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపనున్నట్లు మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మున్సిపల్ సాధారణ సమావేశం చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిలర్లు వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా పరిష్కారం చూపనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ రామదుర్గారెడ్డి, వైస్ చైర్మన్ జువేరియా తబస్సుమ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు.

## 'మెప్మా' ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమంపై అవగాహన

**ప్రజాపక్షం/చండూరు:** ఉల్లాస్ ( అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ అన్ ఇన్ సొసైటీ) కార్యక్రమంపై నిరక్షరాస్యత మహిళల లతో పాటు వాలంటీర్లకు శనివారం చండూరు మున్సిపాలిటీలో మెప్మా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ వాలంటీర్లుగా ఉపాధ్యాయులు ,విద్యార్థులు, అంగన్ వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు లతో పాటు ఇతరులు ఎవరైన బోధించుటకు ముందుకురావాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చుటకు వాలంటరీలుగా ముందుకు వచ్చిన వాలంటరీలను అభినందనలు తెలిపారు. డిఎంసి కె. శివాజీ, మెప్మా టిఎంసి ఎస్. సరిత, వాలంటీర్లు, మహిళలు పాల్గొన్నారు.



# వేసవి శిబిరంలో డ్యాన్స్ సందడి

**ప్రజాపక్షం/నకిరేకల్** :నకిరేకల్ మండలంలోని చందంపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇంగ్లీషు, గణితం, విజ్ఞానశాస్త్రం పాఠాలతో పాటు నృత్యంలోనూ శిక్షణ పొందుతున్నారు.జానపద,దేశభక్తి గీతాలకు విద్యార్థులు చురుకుగా నృత్యం చేస్తూ ఆకట్టుకుంటున్నారు. కొరియోగ్రాఫర్ కె.నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు నృత్య శిక్షణ అందిస్తున్నారు.చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారని ఉపాధ్యాయులు తెలిపారు.

# అంగన్‌వాడీ బాట



**ప్రజాపక్షం/నకిరేకల్** : ప్రతి గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించి చిన్నారుల నమోదు సంఖ్యను పెంచాలని ఐసిడిఎస్ సిడిపిఓ అస్రా అంజుమ్ పేర్కొన్నారు.శనివారం నకరేకల్ పట్టణంలో మహిళా వారోత్సవాలలో భాగంగా ఒగోడు సెక్టార్ ఆధ్వర్యంలో అంగన్వాడి బాట ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడారు అంగన్వాడీ టీచర్లు ప్రతి గ్రామంలో గృహ సందర్శనలు చేసి అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న సేవలను వారికి వివరించి చిన్నారులు కేంద్రాలకు వచ్చేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యదర్శిగా కృష్ణ

**ప్ర్యజాపక్షం/నందికొండ** : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నందికొండ మున్సిపాలిటీ కార్యదర్శిగా బుషరాజుల కృష్ణయ్యను నియమించారు. హిల్ కాలనీలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ నియామకాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆశయాలకు అనుగుణంగా సంస్థ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని సూచించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన కృష్ణయ్య సంస్థ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తానని తెలిపారు. టీయూఎఫ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాయితి జానకి రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు హీరేకార్ రమేష్, రెడ్డి నరసింహ, గోపిశెట్టి నరసింహ, చంద్రమౌళి, దేశ్య నాయక్‌పాల్గొన్నారు.

# ఐదు రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి

**ప్రజాపక్షం/మర్రిగూడ**: రాబోయే ఐదు రోజుల్లో మండలంలోని అన్ని కేంద్రాల్లో మొత్తం ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు.శనివారం ఏఎంసీ రామ్‌రెడ్డిపల్లి గోదాంలో లారీల నుంచి ధాన్యం దిగుమతి చేస్తున్న సందర్భంగా మాట్లాడారు. గత నాలుగు రోజుల నుంచి 12,000 క్వింటాళ్ల ధాన్యాన్ని గోదాంలో దిగుమతి చేస్తున్నామని తెలిపారు.

# కోర్సులు,అధ్యాపకుల నైపుణ్యం ముఖ్యం

**ప్రజాపక్షం/నకిరేకల్** :ఉన్నత విద్యలో కోర్సుల ఎంపికతో పాటు అధ్యాపకుల నైపుణ్యానికీ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు ప్రొఫసర్ బెల్లి యాదయ్య అన్నారు.శనివారం నకిరేకల్ పట్నంలోని డిగ్రీకళాశాలలో పదో తరగతి,ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు నిర్వహించిన ఉన్నత విద్యా కోర్సుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.విద్యార్థి విజయానికి ఆసక్తి, కోర్సు, కళాశాల, అధ్యాపకుల పాత్ర కీలకమన్నారు.సైన్స్,టెక్నాలజీ కోర్సులతో పాటు సామాజిక శాస్త్రలు, కామర్స్, వొకేషనల్ కోర్సుల్లోనూ మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.కోర్సుల ఎంపికలో పూర్తి అవగాహనతో నిర్ణయం తీసుకోవాలని, విద్యా వ్యాపార సంస్థల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా



ఉండాలని సూచించారు.ఈకార్యక్రమానికి కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ ఎం.శ్రీనివాసాచారి సమన్వయకర్తగా వ్యవహరించగా,వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు శ్రీనివాస్,మధుసూదన్ రెడ్డి,డాక్టర్ శంకర్, నర్సింహాచారి,శివశంకర్,ఉపేందర్,ఆసిఫ్, కార్యాలయ సిబ్బంది వెంకన్న,సుదర్శన్,కార్తీక్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులు వరికొయ్యలను కాల్చొద్దు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** వరిపంట కోసిన తర్వాత వరికొయ్యలను, ఇతర పంట వ్యర్థాలను కాల్చి బూడిద చేయడం వల్ల రైతులకు ఎంతో నష్టం జరుగుతుందని, తమ భూములను పంట సాగుకు పనికిరాకుండా చేసుకుంటూ రైతులు తమ వ్యవసాయాన్ని పాడు చేసుకుంటున్నారని హుజూర్‌నగర్ తహసిల్దార్ బండి కవిత అన్నారు. శనివారం ఎవో స్వర్ణ, ఎంపిడివో సుమంత్‌రెడ్డితో కలిసి హుజూర్‌నగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో వరి పొలాలను తహసిల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కొయ్యలను



కాల్చడం వల్ల నేలలో గల కోటానుకోట్ల అన్ని రకాల సూక్ష్మ జీవులు, ఇతర జీవరాశులు చనిపోయి భూమి నిర్వీర్యమైతుందని, పంటల సాగుకు పనికిరాకుండా నిస్సారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అర్వపల్లి:** రైతులు వరి కొయ్యలను కాల్చివేయడంతో పూర్తిగా నేలసారం దెబ్బతింటుందని పర్యావరణానికి పూర్తిగా నష్టం ఏర్పడుతుందని మండల వ్యవసాయ అధికారి గణేష్, అర్వపల్లి ఎస్ఐ సైదులు అన్నారు. శనివారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో వ్యవసాయ శాఖ, పోలీస్ ఆధ్వర్యంలో రైతులకు వరి పంట కాల్చివేయడం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



# సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా వేణు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పొనుగోడు గ్రామ సర్పంచ్ కటికం వేణు ఎన్నికయ్యారు. జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజీగౌడ్ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో సర్పంచుల మండల ఫోరం కమిటిని ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షులుగా గారకుంటతండా గ్రామ సర్పంచ్ అరుణ రమేష్, ప్రధాన కార్యదర్శిగా వెంక్రటాంపురం సర్పంచ్ కీసర వెంకటరమణ బుచ్చయ్య ఎన్నిక కాగా వీరితో పాటు గతంలో ఉన్న కార్యవర్గాన్ని కొనసాగించనున్నట్లు జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామంజీగౌడ్ తెలిపారు. దీనికి సంబంధించిన నియామక పత్రాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, చైర్మన్లు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బంజారా సేవా సంగ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుమన్ నాయక్

**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కంచెల తండా గ్రామానికి చెందిన ధీరావత్ సుమన్ నాయక్ ని శనివారం రోజున ఆలిండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీను నాయక్, రాష్ట్ర నాయకులు రమేష్ నాయక్, కిషన్ నాయక్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బోరు మోటార్ ప్రారంభం

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలంలోని మల్కాపూర్ గ్రామంలో పోచమ్మ గుడి వద్ద గల బోరుకి మోటార్ పంప్ సెట్‌ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొన్నయిల రఘు, ఉప సర్పంచ్ ఆకుల బాలయ్య వార్డు సభ్యులు పిడుగు కావ్య కరుణాకర్ తోడేటి సత్యనారాయణ పాల్గొన్నరు.

# ఏ ఒక్క ఉద్యమకారుడు మిస్ కావొద్దు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ**: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న తెలంగాణ ఉద్యమాకారులను సన్మానిస్తున్నామని, సన్మాన కార్యక్రమంలో ఏ ఒక్క ఉద్యమకారుడు మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులపై ఉందని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి,, మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్, బంటు వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం స్థానిక అమరుల స్థూపం వద్ద దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలకు చెందిన ఉద్యమకారుల వివరాలు నమోదు చేసి మాట్లాడారు. ఉద్యమకారులను గుర్తించి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బెజ్జం సాయి, కొండారపు నాగేశ్వర్‌రావు, నీలకంఠంనాయక్, రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.




# వరద కట్టలు నిర్మించుకోవాలి

**ప్రజాపక్షం/నాంపల్లి** :భూమి కలిగిన ప్రతి రైతు ఉపాధి హామీ నిధులతో భూమి చుట్టూ వరద కట్టలు నిర్మించుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై. శేఖర్ రెడ్డి సూచించారు.శనివారం నాంపల్లి గ్రామపంచాయతీలో జరిగిన జలసంచయ్‌జన్ భగీదారి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రతి రైతు నీటి నిల్వ కోసం పత్తికుంట నిర్మాణం చేపట్టాలని,ప్రతి ఇంటికి రూ.6,200 తో ఇంకుడు గుంతలు నిర్మించాలని కోరారు.జాబ్ కార్డు కలిగి ఈకేవైసీ చేసిన ఉపాధి హామీ కూలీలందరికీ పని అడిగిన వెంటనే పని కల్పిస్తున్నామని తెలిపారు. పనిచేసిన వారికి మే 5వ తేదీ వరకు వేతనాలు చెల్లించామన్నారు.వన మహోత్సవంలో భాగంగా మునగ,పండ్లతోటల పెంపకానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవో రామకృష్ణ శర్మ,ఎంపీఓ సీహెచ్ మధు,ఏపీవో గుంటుక వెంకటేశం,సర్పంచ్ నక్క చంద్రశేఖర్,ఉపసర్పంచ్ పొనగంటి నిర్మల వెంకటయ్య వెలుగు సీసీలు,ఉపాధి హామీ కూలీలు,మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు అల్పాహారం వృద్ధాశ్రమంలో అన్నదానం




**ప్రజాపక్షం/నకిరేకల్** :లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్, విజయలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లా గవర్నర్ స్వగ్రామమైన మంగళపల్లిలో క్లబ్ ఉపాధ్యక్షుడు బచ్చుపల్లి మునీందర్‌రావు దాతృత్వంతో నిర్వహించిన ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా 400 మందికి పైగా ఉపాధి హామీ కూలీలకు అల్పాహారం అందజేశారు.ఈసందర్భంగా మధుమేహ నివారణపై అవగాహన కల్పించే కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం తాటికల్ లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి,వృద్ధాశ్రమం చైర్మన్ ఎన్.రామ్మోహన్‌రావు,క్లబ్ మాజీ అధ్యక్షుడు బచ్చుపల్లి ప్రకాశ్‌రావు,కార్యదర్శి సూర్యచందర్‌రావు,కోశాధికారి అండెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై అనుచిత వ్యాఖ్యలు

**ప్రజాపక్షం/నందికొండ** : తెలంగాణపై మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా హిల్ కాలనీలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శనివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈకార్యక్రమంలో బక్కని నరసింహులు దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాయితి జానకి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర,సంస్కృతి,గుర్తింపుపై అవగాహనతోనే ప్రజాప్రతినిధులు వ్యాఖ్యలు చేయాలని సూచించారు. ఈనిరసన కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్‌జీ,సత్యం,దేశ్యనాయక్,నరసింహ,చంద్రమౌళి,రెడ్డి నరసింహ,కాటు కృష్ణ,నగేష్,ఉక్కు,వేణుగోపాలరావు,విజయ్ పాల్గొన్నారు.

# వాలంటీర్లకు సర్టిఫికెట్ల పంపిణీ

**ప్రజాపక్షం/నడిగూడెం:** మహిళ అక్షరాస్యతకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. మండల కేంద్రంలోని శ్రీశక్తి భవనంలో వాలంటీర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం దుర్గప్రసాద్, మండల సమాఖ్య అకౌంటెంట్ జ్యోతి, మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు విజయరాణి, కోశాధికారి లత, వివోలు, వాలంటీర్లు, మహిళ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.